క్లుప్తంగా

23న మణికంఠస్వామి విగ్రహ ప్రతిష్ట


ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న అయ్యప్పస్వామి దేవస్థానం

వేటపాలెం: పందిళ్లపల్లి గ్రామం మధ్యలో దాతల సహకారంతో రూ.1.50 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించిన అయ్యప్పస్వామి దేవస్థానంలో మణికంఠస్వామి విగ్రహ ప్రతిష్ట ఈ నెల 23వ తేదీన ఉదయం 10.47 గంటలకు జరగనున్నదని ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే రోజు వరసిద్ధి విఘ్నేశ్వరస్వామి, దుర్గాంబికా దేవి, సుబ్రహమణేశ్వర స్వామి, దారు ధ్వజ స్తంభం ప్రతిష్ట కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆదిత్యాది నవగ్రహాలు, జంట నాగదేవతలు విమాన శిఖర కలశస్థాపన ప్రతిష్ఠించనున్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో అయ్యప్పస్వామి భక్తులు పాల్గొనాలని సూచించారు.

గుడిని నిర్మించేందుకు ఆర్థిక సాయం


గ్రామస్తులకు చెక్కు అందజేస్తున్న తహశీల్దార్ సుశీల

మేదరమెట్ల: గుడిని వేరొకచోట నిర్మించుకునేందుకు ఎన్‌హెచ్ అధికారులు ఆర్థిక సాయం అందించారు. కొరిశపాడు మండలం పీ.గుడిపాడు గ్రామ పంచాయతీ పరిధిలో గల పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని మరో ప్రదేశంలో నిర్మించుకునేందుకుగాను రూ.3 లక్షల నగదును 16 ఎన్‌హెచ్ అధికారుల తరపున తహశీల్దార్ సుశీల సోమవారం గ్రామస్తులకు అందజేశారు. రహదారి పీ.గుడిపాడు సమీపంలో ఏర్పాటు చేసిన విమానాలు దిగే ఎమర్జెన్సీ ల్యాండింగ్ ప్రదేశంలో చుట్టు పక్కల 15 మీటర్ల దూరంలో ఎలాంటి కట్టడాలు ఉండకూడదనే క్రమంలో గుడిని మరో ప్రదేశంలో నిర్మించుకోవాలని గతంలోనే రూ.6 లక్షలను గ్రామస్తులకు అందజేశారు.

22న ఉమ్మడి ప్రకాశం కబడ్డీ క్రీడాకారిణుల జట్టు ఎంపిక


చినగంజాం: ఉమ్మడి ప్రకాశం జిల్లాస్థాయి మహిళల విభాగం జిల్లా కబడ్డీ జట్టు ఎంపిక నిర్వహించనున్నట్లు ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ కోశాధికారి చెరుకూరి పుల్లయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగరాయకొండ మండలం పాకల జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఈనెల 22వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ఎంపిక ఉంటుందన్నారు. ఎంపికైన క్రీడాకారిణులు ఈనెల 29 నుంచి డిసెంబర్ 1 వరకు కర్నూలు జిల్లా గోనెగండ్లలో నిర్వహించే 70వ స్టేట్ మహిళల కబడ్డీ చాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. క్రీడాకారిణులు తమ ఆధార్ కార్డులతో హాజరు కావాలని తెలిపారు. వివరాలకు 98486 06573లో సంప్రదించాలని కోరారు.

విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలు అవసరం


మాట్లాడుతున్న డాక్టర్ సుభాషిణి

చీరాల అర్బన్: విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలు చీరాల రూరల్ మండలం ఏపీ మోడల్ స్కూల్‌లో సోమవారం నిర్వహించారు. డీబీఆర్సీ ఏరియా కో–ఆర్డినేటర్ వి.భగవాన్‌దాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చీరాల ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పి.సుభాషిణి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బాలలు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని అధిగమించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.సరళ, డేవిడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు దన్నుగా సహకార సంఘం


ప్రతిజ్ఞ చేస్తున్న సహకార సంఘం సభ్యులు

పర్చూరు (చినగంజాం): రైతులకు దన్నుగా సహకార సంఘం నిలుస్తోందని సహకార సంఘ సభ్యులు పేర్కొన్నారు. సోమవారం అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా పోతుకట్లలోని సహకార సంఘ కార్యాలయంలో కల్లం వీరారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశానికి చీరాల సబ్ డివిజన్ అధికారి అబ్దుల్ కరీం హాజరై సభ్యుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అధికారులు సుధాకర్, రమణయ్య, ఎస్ శివయ్య, బుచ్చయ్య, సాంబయ్య, కృష్ణబాబు, పూర్ణచంద్రరావు, రమాదేవి, రత్నకుమారి పాల్గొన్నారు.

కార్తీక దీపం శుభకరం

- అంతటా కార్తీక సందడి
- ఆహ్లాదకరంగా వాడరేవు తీరం

చీరాల టౌన్: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని వాడరేవు తీరంలో కార్తీక సందడి నెలకొంది. సోమవారం కార్తీక కోటి సోమవారాన్ని పురస్కరించుకుని సుదూర ప్రాంతాలకు చెందిన పర్యాటకులు వాడరేవుకు చేరుకుని సముద్రంలో పుణ్య స్నానాలు ఆచరించారు. వాడరేవు తీరానికి చీరాల, పర్చూరు, చిలకలూరిపేట, నర్సరావుపేట తదితర ప్రాంతాలతో పాటుగా తెలంగాణా రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన పర్యాటకులతో వాడరేవు నిండిపోయింది. చీరాల వాడరేవుకు అధిక సంఖ్యలో పర్యాటకులు వచ్చి ఆనందంగా తీరంలో గడపడంతో వాడరేవులో సందడి నెలకొంది. రూరల్ ఎస్సై పీ జనార్దన్, మెరైన్ ఎస్సై పసుపులేటి సుబ్బారావు, సివిల్, ఏఆర్, మెరైన్ పోలీసులు ప్రత్యేకంగా బందోబస్తు నిర్వహించి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేశారు. తీరంలో భక్తులు లోతుకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. గజ ఈతగాళ్లతో ప్రత్యేక చర్యలు చేపట్టారు. అనంతరం తీరం ఒడ్డున ఉన్న ఆంజనేయస్వామితో పాటుగా రామాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక మాసం ముగిసేంత వరకు వాడరేవు, రామాపురం సముద్ర తీరప్రాంతాల్లో బందోబస్తు చర్యలు చేపడుతున్నామని ఎస్సైలు తెలిపారు.

కిక్కిరిసిన శివాలయాలు..

అద్దంకి/బల్లికురవ: కార్తీక సోమవారం సందర్భంగా పట్టణంతో పాటు మండలంలోని శివాలయాలు భక్తులతో కిక్కిరిశాయి. దీనిలో భాగంగా మండలంలోని దక్షిణకాశిగా పేరు గాంచిన మణికేశ్వరం మల్లీశ్వరాలయానికి భక్తులు పోటెత్తారు. గుండ్లకమ్మ నదిలో పవిత్ర స్నానాల చేసి కార్తీక దీపాలు పెట్టారు. మల్లీశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అధ్యక్షురాలు, దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాటు చేశారు. పట్టణంలోని రామలింగేశ్వర, కమఠేశ్వర, నగరేశ్వర ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

> బల్లికురవ మండలంలోని చెన్నుపల్లి, కొండాయపాలెం, ముక్తేశ్వరం, సూరేపల్లి, వైదన, కొప్పరపాడు, కొమ్మినేనివారిపాలెం, అంబడిపూడి, గుంటుపల్లి, కొణిదెన గ్రామాలోని శివాలయాల్లో శివునికి పంచామృతాలతో రుద్రాభిషేకం, ప్రత్యేక అలంకరణ, అమ్మవారికి కుంకుమ పూజలు చేపట్టారు.


చెన్నుపల్లి శివాలయంలో అభిషేకంలో పాల్గొన్న భక్తులు


విశేష అలంకరణలో పూనూరులోని త్రిపురాంతకస్వామి

యద్దనపూడి: శివకేశవులకు ప్రీతిపాత్రమైన కార్తీక మాసం మెదటి సోమవారం సందర్భంగా మండలంలోని ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకొని శివునికి అభిషేకాలు నిర్వహించారు. భక్తులు వెలిగించిన కార్తీక దీపాలతో ఆలయ పరిసరాలన్ని దీపకాంతులతో దేదీప్యమానంగా వెలుగొందాయి. పూనూరులోని త్రిపురాంతకస్వామి, గన్నవరం కాశీవిశ్వేశ్వర స్వామి, యద్దనపూడి రామలింగేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులతో పాటు అయ్యప్ప, శివ, భవాని, గోవింద మాలాధారులతో ఆలయాలన్ని కిటకిటలాడాయి. పూనూరులోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో స్వామివారికి విశేషపూజలు, గోవిందమాంబ సంకీర్తన నిర్వహించారు.


చీరాల వాడరేవులో పర్యాటకులతో ఆహ్లాదంగా ఉన్న తీరం


పర్చూరు: దీపోత్సవంలో పూజలు చేస్తున్న మహిళ


మణికేశ్వరం ఆలయంలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు


మాట్లాడుతున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

రైతులకు సొసైటీలు అండగా ఉండాలి

- ఏపీ శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

జే.పంగులూరు: రైతులకు సొసైటీలు ఎప్పుడు అండగా ఉండి.. వారిని ఎదుగుదలకు సహకరించాలని ఏపీ శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బాచిన కృష్ణచైతన్య అన్నారు. మండల పరిధిలోని బూదవాడ సొసైటీలో సోమవారం సొసైటీ అధ్యక్షుడు పులకం అంజిరెడ్డి ఆధ్వర్యంలో 70వ అఖిల భారత సహకార వారోత్సవాలు జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణచైతన్య మాట్లాడుతూ సొసైటీలు ఎప్పుడు రైతుల అభివృద్ధికి సహకరించాలని, వారికి వీలైనంత వరకు పంట రుణాలు అధికంగా ఇవ్వాలని కోరారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ముందుగా వారోత్సవ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కో ఆపరేటివ్ సొసైటీ సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ చెన్నారెడ్డి, ఎంపీపీ తేళ్ల నాగమ్మ, వైఎస్సార్ సీపీ జిల్లా నాయకులు జంపాని రవి, మండల కన్వీనర్, మండల ఉపాధ్యక్షుడు యర్రం శ్రీనివాసరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిణి వెంకటసుబ్బారావు, గ్రామ నాయకులు కొమ్మారెడ్డి సుబ్బారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు ఈమని బలరామిరెడ్డి, సొసైటీ డైరెక్టర్లు కొమ్మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఈమని వెంకటేశ్వరరెడ్డి, అలవల సుబ్బారెడ్డి, ఈమని వెంకారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


బూదవాడలో మాట్లాడుతున్న కృష్ణచైతన్య

> కొరిశపాడు మండలం రావినూతల గ్రామ సొసైటీలో అఖిల భారత సహకార వారోత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కృష్ణచైతన్య, ప్రకాశం జిల్లా పీడీసీసీబీ చైర్మన్ ఎం ప్రసాదరెడ్డి (బన్ని) పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ సాధినేని ప్రసన్న కుమారి, మండల పార్టీ అధ్యక్షుడు, ఎంపీపీ సభ్యులు, వైస్ ఎంపీపీ, సర్పంచ్లు, ఎంపీటీసీ, కార్పొరేషన్ డైరెక్టర్లు, సొసైటీ అధ్యక్షులు, సొసైటీ సభ్యులు, కార్యకర్తలు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లు తప్పనిసరి

చీరాల టౌన్: గ్రామాల్లో పేరుకుపోయిన ఇంటిపన్ను వసూళ్లను వేగవంతం చేయాలని ఈవోఆర్డీ మురళీ బాపూజీ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని గ్రామ పంచాయతీల కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. జిల్లా పంచాయతీల అభివృద్ధి అధికారి ఆదేశాలతో పంచాయతీ కార్యదర్శులు ఇంటిపన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. పన్ను వసూళ్లలో అలసత్వం వలన గ్రామ పంచాయతీల్లో పలు సమస్యలు వేధిస్తున్నాయన్నారు. డిసెంబర్ 20 తేదీలోపు పన్ను వసూళ్లు వందశాతం పూర్తి చేయాలని కార్యదర్శులకు సూచించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల సెక్రటరీలు ఉన్నారు.

పకడ్బందీగా కులగణన చేయాలి

బల్లికురవ: ప్రభుత్వం ప్రవేశపెట్టిన కులగణనలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా సకాలంలో పూర్తిచేయాలని ఇన్‌చార్జి ఎంపీడీవో దాసరి సుమతి కోరారు. స్థానిక పరిషత్ కార్యాలయంలో సోమవారం కులగణనపై నక్కబొక్కలపాడు, ఉప్పుమాగులూరు, 1, 2 మల్లాయపాలెం, కొప్పరపాలెం, కొణిదెన గ్రామాలోని సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు శిక్షణతో అవగాహన కల్పించారు. ఈనెల 27 నుంచి డిసెంబర్ 3 వరకు గ్రామాల వారీగా ఎలాంటి లోపాలు లేకుండా గణన పూర్తిచేయాలని ఎంపీడీవో అన్నారు.

అద్దంకి రూరల్: ఈనెల 27వ తేదీ నుంచి డిసెంబర్ 4వ తేదీ వరకు సచివాలయల వారీగా సచివాలయ సిబ్బంది, వలంటీర్లు కులగణన చేపట్టాలని అద్దంకి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కులగణనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ, వైస్‌చైర్మన్ పద్మేష్, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.


అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న కమిషనర్

అంబేడ్కర్ అడుగుజాడలే స్ఫూర్తి

చీరాల రూరల్: మాలలు ఐకమత్యంతో ముందడుగువేసి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలని ఏపీ మాల మహానాడు రాష్ట్ర కన్వీనర్ పీకా మాణిక్యరావు అన్నారు. సోమవారం రాత్రి స్థానిక గడియార స్థంభం సెంటర్లోని గోపాల కృష్ణయ్య పార్కు వద్ద మాలల ఆత్మీయ సదస్సు నిర్వహించారు. కన్వీనర్ మాణిక్యరావు అధ్యక్షత వహించిన ఈ సదస్సులో ముఖ్య అతిథిగా బౌద్ధ మహాసభ అధ్యక్షులు బేతాళ సుదర్శనం పాల్గొని మాట్లాడారు. కొంతమంది స్వార్థపరులు దళితులను విభజించు పాలించు అనే విధంగా వాడుకుంటూ వారి పబ్బం గడుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కన్వీనర్ మాణిక్యరావు మాట్లాడుతూ గతంలో ఏపీ మాల మహానాడు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి స్థానిక సమస్యలపై విజయం సాధించామని, ఆ కోవలో సాధించిందే ప్రస్తుతం బస్టాండ్ వద్దనున్న డాక్టర్ బిఆర్. అంబేడ్కర్ భవనమని చెప్పారు. ప్రసాద్, జయబాబు, పుష్పరాజు ,పాల్ రమేష్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

యద్దనపూడి: ప్రకృతి వ్యవసాయ ద్వారా తక్కువ పెట్టుబడితో పాటు అధిక ఆదాయం పొందవచ్చని ప్రకృతి వ్యవసాయ మాస్టర్‌ట్రైనర్ సీహెచ్ అప్పారావు అన్నారు. సోమవారం మండలంలోని పూనూరు గ్రామంలో మిర్చిపంటలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై క్షేత్రస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనిక పురుగు మందులకు స్వస్తి పలకాలన్నారు. మిర్చి పంటలో రసం పీల్చు పురుగుల నివారణకు నీమాస్త్రం, ఆకుముడత, కాయతొలుచు పురుగు నివారణకు అగ్నిఅస్త్రం, బ్రహ్మాస్త్రం, అలాగే ఇతర కీటకాల నివారణకు దశపర్ణి కషాయం పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎల్‌టూ వెంకటరత్నం, ఐసీఆర్పీలు సంధ్యారాణి, అశ్వని, శ్రీలక్ష్మి, రాధ, పవన్ స్థానిక రైతులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న మాస్టర్ ట్రైనర్ అప్పారావు

తీరప్రాంతంలో గట్టి బందోబస్తు

చీరాల టౌన్: కార్తీకమాసాన్ని పురస్కరించుకుని వాడరేవు సముద్ర తీరప్రాంతానికి వచ్చే భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని రూరల్ ఎస్సై జనార్దన్ అన్నారు. సోమవారం మండలంలోని వాడరేవు గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలీస్ అవుట్‌పోస్టుకు కేటాయించిన సిబ్బందికి పలు సూచనలు అందించారు. అలానే గజ ఈతగాళ్లతో కలిసి ఏటీవీ బైక్ ద్వారా తీరం ఒడ్డున భక్తులకు మైకుల్లో పలు సూచనలు అందించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తీర ప్రాంతానికి వచ్చే భక్తులు పోలీసుల ఆంక్షలు పాటిస్తూ సముద్రంలో స్నానాలు ఆచరించాలన్నారు. లోతుకు వెళ్లకుండా భక్తులు పోలీసులకు సహకరించాలన్నారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం

చీరాల రూరల్: విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పలువురు న్యాయవాదులు పేర్కొన్నారు. అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక విఠల్ నగర్‌లోని ఆర్ రాఘవరెడ్డి మెమోరియల్ ఉన్నత పాఠశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ చీరాల ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సదస్సులో ప్యానల్ అడ్వకేట్స్ ఆసాది సతీష్‌రెడ్డి, వినీలలు పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులు, విధులను గురించి వారికి సంబంధించిన అనేక చట్టాలను గురించి వివరించారు. కార్యక్రమంలో పారా లీగల్ వలంటీర్ ఎస్‌డి. మతీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ జగనన్నే రావాలి


విఠల్‌నగర్‌లో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు


రాజుపాలెంలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు


కేవీ పాలెంలో డిస్‌ప్లే బోర్డు ప్రారంభిస్తున్న ఎంపీపీ, సర్పంచ్

- ఉత్సాహంగా 'వై ఏపీ నీడ్స్ జగన్'

బల్లికురవ/జే.పంగులూరు: ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీలన్నీ అమలుతో దేశంలోనే నంబర్ వన్ సీఎంగా జగనన్న గుర్తింపు పొందారని ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి అన్నారు. సోమవారం కొమ్మినేనివారిపాలెం గ్రామంలో డిస్‌ప్లే బోర్డులు ప్రారంభించి 'వై ఏపీ నీడ్స్' కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ యర్రా శాంతమ్మ, జేసీఎస్ అధ్యక్షుడు టి. నరేష్, సొసైటీ అధ్యక్షుడు దర్శి రామకృష్ణయ్య, స్థానిక నేత చింతల శ్రీనివాసరావు, ఇన్‌చార్జి ఎంపీడీవో సుమతి, సెక్రటరీ ఖాన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

☛ జే.పంగులూరు ఎంపీపీ తేళ్ల నాగమ్మ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బూదవాడలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ పరిధిలో ప్రత్యక్షంగా 25 పథకాలకు గాను రూ. 17.32 కోట్లు నేరుగా లబ్ధిదారులకు అందాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇస్తర్ల మార్తమ్మ, ఉపసర్పంచ్ గాదె బ్రహరెడ్డి, మండల కన్వీనర్, మండల ఉపాధ్యక్షుడు యర్రం శ్రీనివాసరెడ్డి, మండల అభివద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిణి వెంకట సుబ్బారావు, జేసీఎస్ కన్వీనర్ వెంకటరామిరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

చీరాల: రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ మండల అధ్యక్షుడు ఆసాది అంకాలరెడ్డి అన్నారు. సోమవారం చీరాల రూరల్ మండలం రామకృష్ణాపురం–1 సచివాలయం పరిధిలో పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ సూచనలతో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సచివాలయ పరిధిలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బుర్ల సాంబశివరావు, వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ బోయిన కేశవులు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నల్లబోతుల రాజ్‌కుమార్, బిట్రా శ్రీనివాసరావు, పర్వతనేని శ్రీనివాసరావు, ఎ.నారాయణ, గుంటూరు వెంకట సుబ్బారావు, గుర్రం బుజ్జి, బుర్ల మురళి తదితరులు పాల్గొన్నారు. అలానే మున్సిపాలిటిలోని క్లస్టర్–1, 2లోని పాపరాజుతోట–1, విఠల్‌నగర్ సచివాలయ పరిధిలో వార్డు ఇన్‌చార్జి కోడూరి ప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు–2 గుంటూరు మాధవరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు చీమకుర్తి బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి శిఖా సురేష్, జేసీఎస్ పట్టణ ఇన్‌చార్జి కోలా శివ, మున్సిపల్ కౌన్సిలర్లు అప్పల అరుణ, ఈసర్ల సుజాత, గుంటూరు ప్రభాకరరావు, కె.యానాదిరావు, పాత్తూరి సుబ్బయ్య, గోలి జగదీష్, కో ఆప్షన్ సభ్యులు షేక్ కబీర్, కోడూరి నాగజ్యోతి, శిఖాకొల్లి వెంకటేశ్వర్లు, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

కారంచేడు/యద్దనపూడి/చినగంజాం/మార్టూరు: ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా అందించే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేర్పించడమే బాధ్యతగా ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సి ఉందని ఎంపీడీవో పీ లక్ష్మీనారాయణ అన్నారు. ఆయన మండలంలోని ఆదిపూడి గ్రామ సచివాలయ ప్రాంగణంలో సర్పంచ్ నాదెండ్ల నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ ఆర్ రమేష్‌బాబు, ఏపీఓ ప్రదీప్, ఏపీఎం మధుసూదనరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దండా చౌదరిబాబు, పార్టీ నాయకులు చాల్లా సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

☛ మార్టూరు మండలంలోని రాజుపాలెం గ్రామంలో సోమవారం సాయంత్రం నాయకులు అధికారులు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ గర్నెపూడి కోటమ్మ స్థానిక నాయకుల ఆధ్వర్యంలో గ్రామంలోని ఎస్సీ కాలనీ, అసిస్ట్ కాలనీలలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ జాష్టి వెంకట నారాయణ బాబు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, పార్టీ నాయకులు తిరుపతి వెంకట విష్ణు, కొమ్మెర శ్రీను, ఉయ్యాల శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు పఠాన్ కాలేషావలి, బాబునాయక్, గడ్డం మస్తాన్ వలి, జీ రవిచంద్, మైలా చినసాగేశ్వరరావు, జంపని వీరయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

☛ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిగా గెలుపించుకోవాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని బాపట్ల పార్లమెంటరీ జిల్లా కార్యదర్శి తమ్మా అమ్మిరెడ్డి అన్నారు. సోమవారం యద్దనపూడి మండలంలోని జాగర్లమూడి గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ శ్రీనివాసరావు, సర్పంచ్ వెన్నెలమ్మ, పంచాయతీ కార్యదర్శి శరత్, వీఆర్వో వలి, పంచాయతీ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

☛ చినగంజాం మండలంలోని రాజుబంగారుపాలెం సచివాలయంలో సోమవారం మండల పార్టీ కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కే స్వరూపరాణి, కార్యదర్శి ఉషా నాగేశ్వరి, ఈఓపీఆర్డీ వేణు, రమణారెడ్డి, కేవీ సుబ్బారావు చౌదరి, పాదర్తి ప్రకాష్, విజయరామప్రసాద్, బక్కా వెంకటరెడ్డి, సుబ్బారెడ్డి, వీ బసవయ్య, పోతురాజురెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్‌లు పాల్గొన్నారు.

☛ ఇంకొల్లులో మండలంలోని పావులూరు–1 సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని పార్టీ మండల కన్వీనర్ బండారు ప్రభాకరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ షేక్ మస్తాన్‌వలి, ఎంపీటీసీ వలేరు చిట్టిబాబు, మాజీ ఎంపీటీసీ తాటిపర్తి రామాంజమ్మ, సర్పంచ్ బొల్లెద్దు లుధియమ్మ,మాజీ సర్పంచ్ పులకండం బద్దిరెడ్డి, సచివాలయ కన్వీనర్ తాడిపర్తి వెంకటలక్ష్మి, వార్డు సభ్యులు తాడిపర్తి సుబ్బారెడ్డి, బీ అశోక్, సింహాద్రి, సుబ్బారెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, మరియమ్మ పాల్గొన్నారు.